# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన.  తేదీ.22.09.2025.

## దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సాహాల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశంతో  ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని అన్నీ శాఖల సమన్వయంతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో తొలి రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకృత అమ్మవారిని పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మరియు జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్. గార్లు కుటుంబంతో కలసి దర్శించుకోవడం జరిగింది. అనంతరం పల్లకి సేవలో పాల్గొవడం జరిగింది.

అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి టెంపుల్ మరియు టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ద్వారా అక్కడ భక్తుల రద్దీనీ మరియు సిబ్బంది పనితీరును గమనించి ఆయా సెక్టార్ ఇన్ చార్జ్ అదికారులకు పలు సూచనలు చేస్తూ అప్రమత్తం చేయడం జరిగింది.

అదేవిధంగా  విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో బాగంగా భవానిపురం పున్నమిఘాట్ మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన  పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించినారు, ట్రాఫిక్ పరంగా ఎక్కడా రద్దీ ఏర్పడకుండా మరియు పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అదికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు సలహాలు అంధించారు.

* * *